దేశంలో పోస్టు గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సులకు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ప్రసిద్ధి. బోధన ప్రమాణాలు, ల్యాబ్, లైబ్రరీ, ఇతర వసతులు వీటిల్లో మెరుగ్గా ఉంటాయి. ఈ సంస్థల్లో చేరినవారు మేటి ఉపాధి అవకాశాలు సొంతం చేసుకోవచ్చు. ఒకే పరీక్షతో అన్ని జాతీయ సంస్థల సీట్లకూ పోటీ పడే అవకాశం కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్టు (సీయూఈటీ)తో దక్కుతుంది. ఇటీవలే ఆ ప్రకటన వెలువడిన నేపథ్యంలో పూర్తి వివరాలు...

142 విద్యాసంస్థల్లో ప్రవేశానికి దారి!

ఈ ప్రవేశ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహిస్తుంది. గతంలో విశ్వవిద్యాలయాలు విడిగా పరీక్ష నిర్వహించేవి. దీంతో విద్యార్థులు విడిగా దరఖాస్తు చేసుకునే వారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో ఫీజు చెల్లించి, పలు ప్రాంతాలకు వెళ్లి పరీక్షలు రాసే వాళ్లు. ఆ ఇబ్బందులు సీయూఈటీతో తొలగిపోయాయి. ఫిజిక్స్, పొలిటికల్ సైన్స్... కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్... ఎకనామిక్స్, ఇంగ్లిష్... ఇలా అభ్యర్థులు చేరాలనుకున్న విభాగం పరీక్ష రాసి, దేశవ్యాప్తంగా ఆ సబ్జెక్టులో ఉన్న సీట్లకు పోటీపడవచ్చు.

తెలుగు రాష్ట్రాల విద్యార్థులు తొలి ప్రాధాన్యమిచ్చే హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం పీజీ సీట్లన్నీ సీయూఈటీతోనే భర్తీ చేస్తారు. ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ- హైదరాబాద్, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ- విజయనగరం, ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ- అనంతపురంలలో ప్రవేశానికి ఈ స్కోరే ప్రామాణికం. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ- న్యూదిల్లీ, బెనారస్ హిందూ యూనివర్సిటీ- వారణాసి, పాండిచ్చేరి యూనివర్సిటీ, జామియా మిల్లియా ఇస్లామియా.. ఇలా పలు పేరున్న సంస్థల్లో సీట్లకు ఈ స్కోరే ఆధారం.

విద్యార్హత

ఇప్పటికే డిగ్రీ పూర్తిచేసుకున్నవారు, ప్రస్తుతం ఆఖరు సంవత్సరం కోర్సుల్లో ఉన్న విద్యార్థులు సీయూఈటీ రాసుకోవచ్చు. పలు కోర్సులకు ఏదైనా డిగ్రీ సరిపోతుంది. మిగిలినవాటికి డిగ్రీలో సంబంధిత కోర్సు చదివిన వారై ఉండాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఎన్‌టీఏ వెబ్‌సైట్‌లోని బులిటెన్, ఎఫ్ఏక్యూస్ పూర్తిగా చదివి వివరాలు నింపాలి.

తాజా నోటిఫికేషన్‌తో దేశవ్యాప్తంగా మొత్తం 142 విద్యాసంస్థలు పీజీ కోర్సుల్లోకి ప్రవేశం కల్పిస్తున్నాయి. వీటిలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలతోపాటు కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తోన్న విద్యాసంస్థలు, రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ యూనివర్సిటీలు, ప్రైవేటు విద్యాసంస్థలు సైతం ఉన్నాయి.

ఆన్‌లైన్ పరీక్ష

పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. మొత్తం 100 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి రెండు గంటలు. రెండు షిఫ్టుల్లో పరీక్ష జరుగుతుంది. ప్రశ్నలు ఇంగ్లిష్, హిందీ భాషల్లో (లాంగ్వేజ్, సాహిత్య పేపర్లు తప్ప) ఉంటాయి. ఇందులో పార్ట్-ఎ, పార్ట్-బి అనే రెండు విభాగాలు ఉంటాయి. పార్ట్-ఎ 25, పార్ట్-బిలో 75 ప్రశ్నలు వస్తాయి. పార్ట్-ఎలో జనరల్, పార్ట్-బిలో సంబంధిత సబ్జెక్టు ప్రశ్నలు ఉంటాయి. ప్రతి సరైన సమాధానానికి 4 మార్కులు. తప్పు జవాబుకు ఒక మార్కు తగ్గిస్తారు. ఎంఏ/ఎమ్మెస్సీ కోర్సులకు సంబంధించి పార్ట్ ఎలో ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్, మ్యాథమెటికల్ ఆప్టిట్యూడ్, అనలిటికల్ స్కిల్స్‌లో ప్రశ్నలు వస్తాయి. సబ్జెక్టుల వారీ పార్ట్ బి సిలబస్ వివరాలు ఎన్‌టీఏ వెబ్‌సైట్‌లో ఉన్నాయి.

సన్నద్ధత

- రాయాలనుకుంటున్న సబ్జెక్టు సిలబస్ వివరాలు గమనించాలి.
- సిలబస్‌లోని పాఠ్యాంశాలను డిగ్రీ పుస్తకాల నుంచి అధ్యయనం చేయాలి.
- మూడేళ్ల డిగ్రీ పాఠ్యపుస్తకాల్లోని ప్రాథమికాంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. అనువర్తనం, ముఖ్యాంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- గతంలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలు పీజీ ప్రవేశానికి నిర్వహించిన ప్రశ్నపత్రాలు సీయూఈటీని ఎదుర్కోవడానికి ఉపయోగపడతాయి.
- పరీక్షకు ముందు వీలైనన్ని మాక్ టెస్టులు రాసి, ఫలితాలు విశ్లేషించుకుని, సన్నద్ధత కొనసాగిస్తే మేటి సంస్థలో సీటు పొందవచ్చు.

ఇవీ కోర్సులు

ఎంఏ: తెలుగు, ఇంగ్లిష్, హిందీ, కన్నడ, ఉర్దూ, సంస్కృతం, బెంగాళీ, ఏన్షంట్ ఇండియన్ హిస్టరీ కల్చర్ అండ్ ఆర్కియాలజీ, జాగ్రఫీ, స్టాటిస్టిక్స్, మ్యాథ్స్, హోం సైన్స్, లింగ్విస్టిక్స్, నేపాలీ, అరబిక్, ఫ్రెంచ్, జర్మన్, మరాఠీ, పర్షియన్, రష్యన్, చైనీస్, ఫిలాసఫీ, ఆర్ట్ హిస్టరీ, పాళీ, ఎడ్యుకేషన్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సైకాలజీ, సోషల్ వర్క్, ఆంత్రొపాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్, సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇన్‌క్లూజివ్ పాలసీ, ఎనర్జీ ఎకనామిక్స్, హెరిటేజ్ మేనేజ్‌మెంట్, మాస్ కమ్యూనికేషన్, మ్యూజియాలజీ.

ఎమ్మెస్సీ: ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, బోటనీ, కంప్యూటర్ సైన్స్, జాగ్రఫీ, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, సైకాలజీ, హోం సైన్స్, బయో కెమిస్ట్రీ, టెక్ జియో ఫిజిక్స్, జియాలజీ, హెల్త్ స్టాటిస్టిక్స్, అగ్రికల్చర్, డైరీ టెక్నాలజీ, బయో ఇన్ఫర్మాటిక్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, అప్లయిడ్ మైక్రో బయాలజీ, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటింగ్, మ్యాథ్స్ అండ్ కంప్యూటింగ్, కంప్యూటేషనల్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, ఫోరెన్సిక్ సైన్స్, అగ్రో ఫారెస్ట్రీ, సాయిల్ వాటర్ కన్జర్వేషన్, ఫుడ్ టెక్నాలజీ, ప్లాంట్ బయోటెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీ.

ఎంఎఫ్ఏ: పెయింటింగ్, అప్లయిడ్ ఆర్ట్స్, ప్లాస్టిక్ ఆర్ట్స్, పోటరీ అండ్ సిరామిక్స్, టెక్స్‌టైల్ డిజైన్.

ఎంపీఏ: వోకల్ మ్యూజిక్, డ్యాన్స్.

ఎంబీఏ: ఫారిన్ ట్రేడ్, రిస్క్ అండ్ ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, అగ్రి బిజినెస్.

మాస్టర్ ఆఫ్ విొకేషన్: రిటైల్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ మేనేజ్‌మెంట్, మెడికల్ లేబొరేటరీ అండ్ టెక్నాలజీ.

ఎంఎడ్, ఎంఎడ్ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎంఎల్ఐఎస్సీ, మాన్యుస్క్రిప్టాలజీ అండ్ పాలియోగ్రఫీ, ఎంపీఈడీ, ఎల్ఎల్ఎం, ఎంసీఏ, ఎంకాం, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, కార్పొరేట్ కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్, పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్, మాస్టర్ ఆఫ్ అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్.. ఇలా పీజీలో ఉండే అన్ని కోర్సులూ అందుబాటులో ఉన్నాయి. కొన్ని సంస్థలు ఎల్ఎల్ఎం, ఎంటెక్, ఎంఎడ్, ఎంఏ/ఎమ్మెస్సీ-బీఎడ్ కోర్సులూ అందిస్తున్నాయి.

సీయూఈటీలో సాధించిన స్కోరుతో ప్రవేశం పొందగోరే విశ్వవిద్యాలయానికి విడిగా దరఖాస్తు చేసుకోవాలి.

ముఖ్య సమాచారం

ఆన్‌లైన్ దరఖాస్తులు: ఏప్రిల్ 19 సాయంత్రం 5 వరకు స్వీకరిస్తారు.

దరఖాస్తు ఫీజు: (మూడు టెస్ట్ పేపర్ల వరకు) జనరల్ అభ్యర్థులకు రూ.1000. ఓబీసీ - ఎన్‌సీఎల్/జనరల్-ఈడబ్ల్యూఎస్‌లకు రూ.800, ఎస్సీ/ఎస్టీ/థర్డ్ జెండర్‌లకు రూ.750, దివ్యాంగులైతే రూ.700. అదనపు టెస్ట్ పేపర్లు (ప్రతి పేపర్‌కు) జనరల్ అభ్యర్థులకు రూ.500 చెల్లించాలి. మిగిలినవాళ్లకు రూ.400.

పరీక్ష తేదీలు: తర్వాత ప్రకటిస్తారు.

పరీక్ష కేంద్రాలు: రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అన్ని ముఖ్య ప్రాంతాల నుంచీ పరీక్ష రాసుకోవచ్చు. ఏపీలో 24, తెలంగాణలో 11 ప్రాంతాల్లోని వివిధ కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు.

ఇ-అడ్మిట్ కార్డ్: అడ్మిట్‌కార్డ్‌ను ఎన్‌టీఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. పరీక్ష కేంద్రం, తేదీ, షిఫ్ట్/టైమ్‌కు సంబంధించిన వివరాలన్నీ అందులో ఉంటాయి. పరీక్షను రోజూ 2 షిఫ్ట్‌ల్లో నిర్వహిస్తారు. ఉదయం 10 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5 వరకు ఇవి ఉంటాయి.

వెబ్‌సైట్: https://cuet.nta.nic.in/

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

డయాలసిస్ యూనిట్‌లో 60 పోస్టులు

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళానికి చెందిన పలాసలో ఉన్న కిడ్నీ రిసెర్చ్ సెంటర్ అండ్ డయాలసిస్ యూనిట్‌లో తాత్కాలిక ప్రాతిపదికన పని చేయటానికి 60 పోస్టులను భర్తీ చేయనున్నారు.
1. సెక్యూరిటీ గార్డ్/ జనరల్ డ్యూటీ అటెండెంట్లు: 10వ తరగతి పాసై ఉండాలి.
2. సపోర్టింగ్ స్టాఫ్/ జనరల్ డ్యూటీ అటెండెంట్లు: 10వ తరగతి.
3. సోషల్ వర్కర్: బీఏ/ బీఎస్‌డబ్ల్యూ/ ఎంఏ/ ఎంఎస్‌డబ్ల్యూ.
4. సీఆర్ఎం టెక్నీషియన్: డీఎంఐటీ కోర్సు ఉత్తీర్ణత.
5. ల్యాబొరేటరీ టెక్నీషియన్:టీఎంఎల్‌టీ/ బీఎస్సీ ఎంఎల్‌టీ ఉండాలి.
6. డయాలసిస్ టెక్నీషియన్: డిప్లొమా.
7. ఓటీ అసిస్టెంట్: 7వ తరగతి.
8. రిజిస్ట్రేషన్ క్లర్క్: గ్రాడ్యుయేషన్.
9. జూనియర్ అసిస్టెంట్: గ్రాడ్యుయేషన్.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
చిరునామా: సూపరింటెండెంట్, జీజీహెచ్, శ్రీకాకుళం.
దరఖాస్తుకు చివరి తేదీ: 31.03.2023.
వెబ్‌సైట్: https://srikakulam.ap.gov.in/

వాక్‌ఇన్ ఇంటర్వ్యూ

సివిల్ అసిస్టెంట్ సర్జన్ కొలువులు

ఏపీ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఉన్న ఆసుపత్రుల్లో 445 సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, స్పెషాలిటీ వైద్యుల నియామకాలకు వాక్-ఇన్-ఇంటర్వ్యూలు జరగనున్నాయి. వివిధ విభాగాల్లో శాశ్వత, ఒప్పంద విధానంలో ఈ నియామకాలు జరగనున్నాయి.
స్పెషాలిటీలు: జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, డెర్మటాలజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, గైనకాలజీ, అనస్థీషియా, ఈఎన్‌టీ, పాథాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, ఆప్తాల్మాలజీ, రేడియాలజీ.
అర్హత: సంబంధిత స్పెషాలిటీలో డిప్లొమా/ డీఎన్‌బీ/ పీజీ డిగ్రీ.
వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: విద్యార్హతలో సాధించిన మార్కులు, పని అనుభవం ఆధారంగా.
వాక్-ఇన్-రిక్రూట్‌మెంట్ తేదీలు: మార్చి 23, 25, 27.
వేదిక: డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం, పాత జీజీహెచ్ క్యాంపస్, హనుమాన్ పేట్, విజయవాడ.
వెబ్‌సైట్: http://hmfw.ap.gov.in/

ఐఆర్‌సీటీసీ, సౌత్ సెంట్రల్ జోన్‌లో..

ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్‌సీటీసీ), సౌత్ సెంట్రల్ జోన్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన 42 హాస్పిటాలిటీ మానిటర్ ఖాళీల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
అర్హత: ఎంబీఏ (టూరిజం అండ్ హోటల్ మేనేజ్‌మెంట్)తో పాటు సంబంధిత రంగంలో రెండేళ్ల పని అనుభవం.
వయసు: 01.04.2023 నాటికి 28 సంవత్సరాలు మించకూడదు.
పని ప్రదేశాలు: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్.
ఎంపిక: విద్యార్హతలు, ఇంటర్వ్యూ, మెడికల్ ఫిట్‌నెస్ ఆధారంగా.
వాక్-ఇన్-ఇంటర్వ్యూ స్థలం/ తేదీలు:
03.04.23/ 04.04.23: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వద్ద, వీఎస్ఎస్ నగర్, భువనేశ్వర్
08.04.23/ 09.04.23: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఎఫ్-రో, విద్యా నగర్, డీడీ కాలనీ, హైదరాబాద్.
వెబ్‌సైట్: https://irctc.com/new-openings.html

టూరిజం మానిటర్ ఉద్యోగాలు

ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్‌సీటీసీ), సౌత్ సెంట్రల్ జోన్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన 6 టూరిజం మానిటర్ పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
అర్హత: బ్యాచిలర్ డిగ్రీ (టూరిజం). లేదా పీజీ/ డిప్లొమా (ట్రావెల్ అండ్ టూరిజం)తో పాటు టూర్ ఆపరేషన్/ ట్రావెల్ ఏజెన్సీ సంస్థల్లో రెండేళ్ల పని అనుభవం.
వయసు: 01.04.2023 నాటికి 28 సంవత్సరాలు మించకూడదు.
పని ప్రదేశాలు: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్.
ఎంపిక: విద్యార్హతలు, ఇంటర్వ్యూ, మెడికల్ ఫిట్‌నెస్ ఆధారంగా.
వాక్-ఇన్-ఇంటర్వ్యూ స్థలం/ తేదీలు:
03.04.23/ 04.04.23: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వద్ద, వీఎస్ఎస్ నగర్, భువనేశ్వర్
08.04.23/ 09.04.23: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఎఫ్-రో, విద్యా నగర్, డీడీ కాలనీ, హైదరాబాద్.
వెబ్‌సైట్: https://irctc.com/new-openings.html

విజయవాడ కేంద్రీయ విద్యాలయంలో..

విజయవాడలోని కేంద్రీయ విద్యాలయం నం.2 2023-24 విద్యా సంవత్సరానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన పార్ట్ టైమ్ టీచర్/ స్టాఫ్ నియామకానికి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
1. టీజీటీ(హిందీ/ ఇంగ్లిష్/ సోషల్ సైన్స్/ మ్యాథ్స్/ సంస్కృతం/ సైన్స్) 2. పీఆర్‌టీ (ప్రైమరీ టీచర్) 3. కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ 4. అకడమిక్ కౌన్సెలర్ 5. స్పెషల్ ఎడ్యుకేటర్
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, పీజీ డిప్లొమా, బీఈడీ, డీఈడీ, సీటెట్, టెట్ ఉండాలి.
ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా.
ఇంటర్వ్యూ తేదీలు: 24.03.2023, 25.03.2023.
వేదిక: కేంద్రీయ విద్యాలయం, విజయవాడ.
వెబ్‌సైట్: https://no2vijayawada.kvs.ac.in/

చదువు
కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలుఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
మా చిరునామా: చదువు,
ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్,
అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,
రామోజీ ఫిల్మ్‌సిటీ - 501 512 edc@eenadu.in

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

గ్రాఫిక్స్ డిజైన్

సంస్థ: క్రియేషన్స్ ఓవర్సీస్
స్టైపెండ్: నెలకు రూ.11,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్ నైపుణ్యాలు
☛ internshala.com/i/28fa0d

బిజినెస్ ఎనలిటిక్స్

సంస్థ: స్కేల్ ల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: డేటా ఎనలిటిక్స్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, పైతాన్, రిసెర్చ్ అండ్ ఎనలిటిక్స్, మైఎస్‌క్యూఎల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/44dada

ఆడిటింగ్

సంస్థ: ఫిర్స్‌కోర్స్
స్టైపెండ్: నెలకు రూ.7,500
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: ఆడిటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/79f5ae

అడ్మినిస్ట్రేషన్ (సీఈఓ ఆఫీస్)

సంస్థ: నాట్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: బ్లాక్‌చెయిన్, బిజినెస్ రిసెర్చ్, క్లయింట్ రిలేషన్‌షిప్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇన్వెస్టింగ్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/a8fe91

సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: ధన్‌రాజ్ జైన్ జ్యువెలర్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: క్రియేటివ్ మార్కెటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/08895b

ఎడ్యుకేషన్ కౌన్సెలింగ్

సంస్థ: మోక్ష్
స్టైపెండ్: నెలకు రూ.15,000-20,000
దరఖాస్తు గడువు: మార్చి 30
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
☛ internshala.com/i/58cab3

విద్యార్థులందరికీ ఎన్నో లక్ష్యాలు ఉంటాయి. కానీ కొందరు మాత్రమే వాటిని సజావుగా సాధించగలుగుతున్నారు. మిగిలినవారి సంగతి..? మొదట్లో ఉన్న ఉత్సాహం చివరి వరకూ కొనసాగకపోవడంతో వీరు మధ్యలోనే వదిలిపెట్టేస్తుంటారు. ఇలా కాకుండా చివరవరకూ అదే స్ఫూర్తిని కొనసాగించాలంటే...?

సాధన... కృషి సాగటం లేదా?

'బా'గా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలి.. ఈ ఇంటర్వ్యూలో నెగ్గి ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలి.. లక్షల మంది పోటీ పరీక్షలు రాస్తున్నాసరే.. నేను మాత్రం పాసవ్వాల్సిందే..' ఇలా ఎవరికివారు కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. అవి ఆచరణలోకి రావటానికి పాటించాల్సిన మెలకువలు ఏమిటంటే..

ఇష్టంగా చదవాలి

ఏదో తప్పదుకాబట్టి మొక్కుబడిగా చదవాలనుకోవడం వేరు. సాధించి తీరాలనే పట్టుదలతో ఇష్టంగా చదవడం వేరు. స్నేహితులు చదువుతున్నారనో, డిమాండ్ ఉందనో మీరో కోర్సును ఎంచుకున్నారనుకుందాం. ఇష్టంతో కాకుండా.. ఇతరుల అభిప్రాయాలకు విలువనిచ్చి అలాచేసి ఉండొచ్చు. దీంతో మొదట్లో ఉన్న ఉత్సాహం కాస్తా క్రమంగా కరిగిపోతుంది. పొరపాటు చేశామనే భావనే రోజురోజుకూ పెరుగుతుంది. అలాకాకుండా మీకు ఇష్టమైన కోర్సునే ఎంచుకుంటే ఎలాంటి ఇబ్బందీ ఉండదు. చివరివరకూ అదే ఉత్సాహాన్ని కొనసాగించగలుగుతారు.

కారణం సరైందేనా..

అందరూ అన్ని రోజులూ ఒకే విధంగా ఉండలేరు. ఒకరోజు సంతోషంగా అనిపించొచ్చు.. మరోరోజు విచారంగానూ ఉండొచ్చు. అలాంటప్పుడు విచారానికి వెనుక ఉన్న అసలు కారణాన్ని అన్వేషించాలి. అది సరైనదా కాదా అనే దిశగానూ ఆలోచించాలి. సరికాని దాని గురించి గంటలకొద్దీ ఆలోచిస్తూ కూర్చుంటే ప్రతికూల ఆలోచనలే వస్తాయి. ఇలాంటి వాతావరణంలో ఉత్సాహంగా చదువును కొనసాగించలేరు. తార్కికంగా, హేతుబద్ధంగా ఆలోచించడం మొదలుపెడితే ఆనందంగా ముందుకు వెళ్లగలుగుతారు.

సహనంతోనే ఫలితం

అన్ని పనులూ వెంట వెంటనే జరిగిపోయి ఉత్తమ ఫలితం వచ్చేయాలంటే ఏదీ సాధ్యం కాకపోవచ్చు. ఏది సాధించాలన్నా ముందుగా కావాల్సింది సహనమే. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే పరీక్షలు ఉండవు కదా. అధ్యాపకులు పాఠాలు బోధించాలి.. వాటిని విద్యార్థులు అర్థం చేసుకోవాలి. చివరగా వార్షిక పరీక్షలు రాయాలి. ఆ తర్వాతే తుది ఫలితాలు వస్తాయి. ఇదంతా జరగడానికి అటూఇటూగా ఏడాది సమయం పడుతుంది. సహనమే లేకపోతే చేసే ప్రయత్నాలను మధ్యలోనే ఆపేసే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు సిలబస్ మొత్తం పూర్తిచేయాలనే ఆతృతలో అర్థమైనా కాకపోయినా చదువుకుంటూ వెళితే.. ఫలితం శూన్యమే. కాస్త సమయం తీసుకున్నా పాఠ్యాంశాలను అర్థంచేసుకుంటూ మెల్లగా చదవాలి. వేయి అడుగుల ప్రయాణమైనా.. మొదలయ్యేది ఒక్క అడుగుతోనే కదా!

సానుకూల ఆలోచనలు

మనసంతా ప్రతికూల ఆలోచనలతో నిండిపోతే ఏ పనీ చేయాలనిపించదు. గతంలో మొదలుపెట్టిన పనినీ చివరివరకూ కొనసాగించలేరు. ఏ విషయం గురించైనా ప్రతికూలంగా ఆలోచిస్తే నిరాశ పెరిగిపోతుంది. ఉదాహరణకు కాస్త కష్టంగా అనిపించే సబ్జెక్టును చదువుతున్నారు అనుకోండి.. అలాంటప్పుడు 'ఈ సబ్జెక్టు ఇంతే ఎంత కష్టపడ్డా ఇందులో పాసుమార్కులే గగనం' అనుకుంటే చదువు ముందుకు సాగదు. 'ఇది స్కోరింగ్ సబ్జెక్టు.. కాస్త ప్రయత్నిస్తే మంచి మార్కులు తెచ్చుకోవచ్చు' ఇలా ఆలోచించారనుకోండి వెంటనే ఉత్సాహంతో పుంజుకుంటారు. సంతోషంగా చివరి వరకూ చదవగలుగుతారు. ఎప్పటికప్పుడు సానుకూలంగా ఆలోచించడానికి ప్రయత్నిస్తే ఏ పనినైనా సగంలోనే వదిలిపెట్టాల్సిన అవసరం రాదు. కాబట్టి ఎంతటి క్లిష్ట పరిస్థితులనైనా సానుకూల ఆలోచనలతో జయించవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

సంతోషం పంచుకోవాలి

అనుకున్నది సాధించినప్పుడు ఆ ఆనందాన్ని స్నేహితులు, కుటుంబసభ్యులతో పంచుకోవాలి. ఉదాహరణకు మీకిష్టమైన సబ్జెక్టులో క్లాసులోని అందరికంటే ఎక్కువ మార్కులు సంపాదించాలనుకున్నారు. అనుకున్నట్టుగానే సాధించారు కూడా. ఆ సంతోషాన్ని నలుగురితో కలిసి పంచుకుంటే రెట్టింపు అవుతుంది. ఆ ఆనందం మీలో ఆత్మవిశ్వాసాన్నీ పెంచుతుంది. దాంతో ఏ పని మొదలుపెట్టినా మధ్యలో ఆపేయాలనే ఆలోచనే రాదు.

సృజనాత్మకత

ఎప్పుడూ ఒకే విధంగా మూసధోరణిలో పనులు చేసుకుంటూ వెళితే కొన్నాళ్లకే బోరు కొట్టేస్తుంది. పరిధిని దాటి సులువైన పద్ధతుల కోసం ఆలోచించాలి. చేసే పనులనే కాస్త కొత్తగా, సృజనాత్మకంగా చేయడానికి ప్రయత్నించాలి. ఉదాహరణకు ఒక సబ్జెక్టును తీసుకుని రోజంతా అదే చదువుతూ కూర్చోకూడదు. దీనివల్ల మెల్లగా చదవొచ్చులే అనే ధోరణితో సమయాన్ని వృథా చేస్తారు. దీనికి బదులుగా టైమ్‌టేబుల్ వేసుకుని సబ్జెక్టులకు సమయాన్ని కేటాయించాలి. దీన్ని ఆచరించడం వల్ల సమయం వృథా కాదు, ఉత్సాహంగానూ చదవగలుగుతారు.

చురుగ్గా పనిచేస్తేనే

సాధించాల్సిన లక్ష్యాల గురించి వివిధ రకాలుగా ఆలోచిస్తారు. తగిన ప్రణాళికలూ వేసుకుంటారు. అయితే మీ అభివృద్ధి ఎప్పుడూ ఊహలకే పరిమితం కాకూడదు. మీ ఆలోచనల రథానికి మీరే సారథి. కాబట్టి మీ నాయకత్వంలోనే అవన్నీ నిజమయ్యేలా అన్ని రకాలుగా ప్రయత్నించాలి. మీరు బద్ధకంగా ఉండకుండా చురుగ్గా పనిచేస్తేనే వాటిని నిజం చేయగలుగుతారు.

అతిగా ఆలోచించడం

ప్రతి చిన్న విషయాన్నీ భూతద్దంలో చూడటం వల్ల స్థిమితంగా ఉండలేరు. మానసిక ప్రశాంతతనూ కోల్పోతారు. దాంతో చేతిలో పుస్తకం ఉన్నా.. ఆలోచనలు ఎక్కడో ఉంటాయి. చదువుతున్న దానికి మధ్యలోనే అంతరాయం కలిగి సమయం వృథా అవుతుంది. ఉదాహరణకు ప్రీఫైనల్స్‌లో మార్కులు తక్కువ వచ్చాయనుకుందాం. ఫైనల్స్‌లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుందేమోననే అనుమానం పెట్టుకుంటే స్థిమితంగా చదవలేరు.

మార్పు సహజం

మార్పు అనేది అత్యంత సహజం. నిన్నటిలా ఈరోజు ఉండదు.. ఈరోజులా రేపూ ఉండదు. ఈ సూత్రం చదువుకూ వర్తిస్తుంది. 'నేనింతే.. ఇలాగే ఉంటాను. నాకిష్టమైన పద్ధతిలోనే చదువు తాను' అని భీష్మించుకుని కూర్చుంటే కుదరదు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మిమ్మల్ని మీరు కొత్తగా ఆవిష్కరించుకోవాలి. నిపుణుల సలహాలు, సూచనలతో చదివే విధానంలోనూ అవసరమైన మార్పులు చేసుకుంటూ వెళ్లాలి. కొత్త పద్ధతులను అనుసరించడం వల్ల మరింత సులువుగా లక్ష్యాన్ని సాధించే అవకాశ